# ట్రాప్... ట్రాప్...



దూరి నరసింహారెడ్డి

## గెస్ట్‌హౌస్‌లోకి చిలుక

**ఆ అమ్మాయి లంగా, వోణీ వేసుకుని పదహారణాల తెలుగు పిల్లలా సిటీలో బుద్ధిగా చదువుకునేది. ఒక వగలాడి ఆ అమ్మాయికి వల వేసి చుడీదార్‌లలోకి, రెస్టారెంట్‌లలోకి దింపింది. ఆ తర్వాత నేరుగా నరక కూపంలోకి...**

**జూ**బ్లీ హిల్స్ శివార్లలోని ఒక గెస్ట్‌హౌస్‌లో మందు పార్టీ.

ముగ్గురు వయసు మళ్లిన వ్యక్తులు.

సిటీలో పరపతి, అధికారం, రాజకీయ ప్రాబల్యం ఉన్న పెద్ద మనుషులు.

టైము రాత్రి పది గంటలు అయ్యింది.

'మిస్టర్ రావ్! పార్టీ ఇస్తానని ఇంత దూరం తీసుకొచ్చారు. ఒట్టి పార్టీయేనా... యింకేమైనా ఉందా' పెదాలు చప్పరించుకుంటూ అడిగాడు మిస్టర్ మూర్తి.

అప్పటికే అతడు హాఫ్ బాటిల్ తాగాడు. మందు తర్వాత, నిద్రకు ముందు కావలసినదాన్ని అతడు చూచాయగా చెబుతున్నాడు.

మిస్టర్ యాదవ్‌ది కూడా ఇంచుమించు అదే స్థితి.

'చెప్పండి మిస్టర్ రావ్. ఏమైనా ఉందా? లేదా? పిలిపించాలా?' అన్నాడు మిస్టర్ యాదవ్.

'పిలపించడం ఎందుకండీ? చిటికేస్తే వస్తారు. ముసలీ ముతకా అనుకుంటున్నారా? ఫ్రెష్, వెరీ ఫ్రెష్, కాలేజీ అమ్మాయిలు' అని, కన్నుగీటాడు మిస్టర్ రావ్.

ఆ తర్వాత అతడు నిజంగానే చిటికేశాడు.

గెస్ట్‌హౌస్ లోపలనుంచి ముగ్గురు అమ్మాయిలు... పదిహేడు – పద్దెనిమిదేళ్ళు కూడా నిండని చదువుకునే అమ్మాయిలు.

మిస్టర్ యాదవ్, మిస్టర్ మూర్తిలకు మతిపోయింది.

'మిస్టర్ రావ్? ఎలా పట్టగలిగారు యింత లేత మొగ్గల్ని' అన్నారిద్దరూ.

'నేనా? నా వల్ల ఎక్కడవుతుంది. మన కమల ఉందిగా. ఆమెకు చెప్తే చాలు' అన్నాడు మిస్టర్ రావ్.

* * * *

'ఏయ్ సౌందర్యా? ఏంటీ ఇవాళ కాలేజీకి ఆలస్యం' కెనెటిక్ హోండాకు స్టాండేస్తూ అడిగింది కమల.

ప్రోలెన్ టైట్స్, వైట్ టాప్స్, రేబాన్ గ్లాసెస్, గోల్డ్ రిస్ట్‌వాచ్, చేతిలో సెల్ ఫోన్‌తో ధనవంతులైన ఆధునిక ఆడపిల్లలకు ప్రతినిధిలా ఉందామె.

కారణం చెప్పడానికి సౌందర్య మొహమాట పడింది.

'చెప్పు, బస్ లేటా?'రెట్టించింది కమల.

'అదేం కాదు. మెస్‌లో గొడవ. కూర సరిగ్గా వండలేదని ఒకమ్మాయి వార్డెన్ మీద తిరగబడింది' అంది సౌందర్య.

'ఇలా హాస్టళ్లలో ఉండి ఎందుకు ఇబ్బంది పడతావ్. ఏదైనా ఫ్లాట్ తీసుకోచ్చుగా' అంది కమల.

సౌందర్య నవ్వింది ఆమె సలహాకు. నూటాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్లెటూరు నుంచి ఇక్కడకొచ్చి చదువుకోవడానికే స్థోమత లేదు. ఇంక ఫ్లాట్‌లూ... రెస్టారెంట్లూ... ఖరీదైన బట్టలూనా?

ఇవ్వడామె అస్తంతా కలిపి రెండు జతల లంగా ఓణీలు, కొన్ని కాటన్ చీరలు, వుస్తకాలు. అంతే.

'రా...కాంటీన్‌కు వెళదాం' అని, సౌందర్య వైపు తేరిపార చూస్తూ అంది కమల. 'సౌందర్యా? ఇంత అందంగా ఉంటావు గదా, కొంచం కూడా మేకప్ చేసుకోవేంది నువ్వసలు? కడిగిన ముత్యంలాంటి నీ ముఖానికి కొంచెం మేకప్ టచ్ ఇస్తే... అబ్బ! నాకే ముద్దొస్తావోయ్' అంది.

అనడమే కాదు, ఆ సాయంత్రమే ఆమెకు తన దగ్గర కొని రెడీగా ఉంచుకున్న మేకప్ కిట్ ప్రజెంట్ చేసింది.

వద్దు వద్దంటూనే చేయి ముందుకు చాపింది సౌందర్య.

మరుసటి రోజు సాయంత్రం సౌందర్యను ఓ స్టార్ హోటల్‌కు తీసుకెళ్లింది కమల.

కమల మంచి తనానికీ, అంత డబ్బున్నా, తన లాంటి ఆడపిల్లతో స్నేహం చేసి మా౦ సాయం చేస్తున్న ఆమె సహృదయానికీ ఎంతో పొంగి పోతూ ఆమె వెంట నడిచింది సౌందర్య.

అక్కడ వాళ్ల కోసమే ఎదురు చూస్తున్న ముగ్గురు కుర్రాళ్ళు అమితోత్సాహంతో రిసీవ్ చేసుకున్నారు. వాళ్ళకు సౌందర్యను పరిచయం చేసింది కమల.

కమాన్ సౌందర్య జాయిన్ అప్. ఇవాల్టినుంచి ముద్దుగా నిన్ను 'సౌ' అని పిలుస్తాం. ఓ.కె. అన్నాడొకడు.

వారి పలకరింపుకి సౌందర్య తెగ సిగ్గుపడిపోయింది.

'ఏయ్, ఏమిటా సిగ్గు, వీళ్లంతా మనవాళ్ళే. జస్ట్ ఫ్రెండ్స్' అని సౌందర్య జాకెట్‌కీ, లంగాకీ నడుమ మెత్తగా గిల్లింది కమల. ఊహించని ఈ పరిణామానికి తుళ్లిపడింది సౌందర్య.

'మరందుకే చెప్తాను. లంగా ఓణీలో సెక్సీగా కనిపిస్తావని. అందుకే నీకోసం చిన్న గిఫ్ట్ చుడీదార్' అని గిఫ్ట్‌ప్యాకెట్ ఆమె చేతిలో పెట్టింది.

ఐస్‌క్రీమ్ తినడంతో ఆ రోజు పార్టీ ముగిసింది.

ఇలా మేకప్ కిట్, ఐస్‌క్రీమ్‌లతో ప్రారంభమైన బహుమానాల పరంపర ఆమెకు కావలసిన అన్ని వస్తువులూ సమకూరే దాకా కొనసాగింది.

కమల మీద సౌందర్యకు రోజు రోజుకు కృతజ్ఞత

పెరిగిపోతోంది.

ఒక రోజు సాయంత్రం, నగరానికి బయట ఓ అపార్ట్‌మెంట్. ముగ్గురు కుర్రాళ్ళు, కమల, సౌందర్య. పార్టీ మొదలయ్యింది. కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్‌లతో పాటు ఈ సారి ఇతర ఉపద్రవాలు ఉండటంచూసి సౌందర్య కొంత ఇబ్బంది పడింది.

'జిన్నే. పర్వాలేదు. ఇది లేడీస్ స్పెషల్' అని తను కొంచెం తాగి, కొంచెం సౌందర్యకిచ్చింది కమల,

అది తాగాక మరో పెగ్గు పోసింది.

అయితే ఆ ముగ్గురు కుర్రాళ్లు ఆమెను తాకే ప్రయత్నం చేయలేదు.

మరుసటి రోజు మళ్ళీ పార్టీ.

ఈ సారి నాలుగైదు పెగ్గులు తాగింది సౌందర్య.

మందు తాగించాక గంజాయి నింపిన సిగరెట్టు పీల్చి సౌందర్యకిచ్చారు.

గుండెల నిండా పీల్చింది.

ఒళ్లంతా దూది పింజెలా గాలిలో తేలిపోతున్న వింత అనుభూతి.

తనకు ఏదో కావాలనిపిస్తోంది. కానీ ఏం కావోలో తెలీదు.

మెల్లిగా ఒకబ్బాయి ఆమె నడుం మీద చేయి వేశాడు. ఇంకో అబ్బాయి ఒళ్ళంతా తడిమి దగ్గరకు లాక్కున్నాడు. ఆ స్పర్శ, కవ్వింత ఆమెను ఎక్కడికో తీసుకెళుతున్నాయి. కానీ, ఎవ్వరూ శృతి మించలేదు.

ఆ తర్వాత రోజు కమల రాలేదు. పనుందని తప్పించుకుంది. సౌందర్యకు సిగరెట్ పొగ గుర్తొచ్చి తనే వెళ్లింది.

ఆ ముగ్గురూ కుర్రాళ్ళే.

సిగరెట్ మీద సిగరెట్.

ముగ్గురూ కలిసి మత్తుగా ఆక్రమించుకున్నారామెని.

వాళ్ళ స్పర్శకు, వేడి నిట్టూర్పులకు ఆమెలోని ఆడతనం మేల్కొంది.

సిగ్గు ఎగ్గూ గాలికి వదిలి వాళ్లకు పూర్తిగా సహకరించిందామె.



ఆలా... ఆ రోజు బిగుసుకున్న ఉచ్చు ఈ నాటికీ విడిపోలేదు.

ఇప్పుడు సౌందర్య తనంతట తాను బంగ్లాలకు, గెస్ట్‌హౌస్‌లకు వెళుతోంది.

తను కూడా కమల లాగే కొత్తగా చేరిన అమ్మాయిలను వేటాడుతోంది.